క్లుప్తంగా

పుట్టలో శివలింగం లభ్యం



వెంకటగిరిరూరల్: వ్యవసాయ పొలాల్లో పూజలు చేసేందుకు పుట్టవద్దకు వెళ్లిన ఆ గ్రామస్తులకు పురాతన శివలింగం బయటపడింది. ఈ ఘటన మండలంలోని గొడ్లగుంట గ్రామంలో బుధవారం జరిగింది. గొడ్లగుంట గ్రామానికి చెందిన కొందరు ఆ గ్రామ వ్యవసాయ పొలాల వద్ద ఉన్న నాగుల పుట్టవద్ద పూజలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పుట్ట చుట్టూ ఉన్న ముళ్ల పొదలను తొలగిస్తుండగా శివలింగం బయటపడింది. 400 సంవత్సరాల క్రితానికి సంబంధించి శివలింగంగా ఉండవచ్చునని గ్రామస్తులు భావిస్తున్నారు. అనంతరం ఆ శివలింగంకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.

చుక్కల భూములకు పట్టాలు ఇప్పించండి

గూడూరురూరల్: తాము ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న చుక్కల భూములకు పట్టాలు ఇప్పించి న్యాయంచేయాలని చిట్టమూరు మండలం అరవపాళెం గ్రామ దళితులు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావును కోరారు. బుధవారం గూడూరులోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారికి లేఖ రాశారు. దళితులకు న్యాయం చేసి చుక్కల భుములకు పట్టాలు ఇప్పించేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గూడూరు డివిజన్ ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కమిటీ సభ్యుడు కూరపాటి రవీంద్రబాబు పాల్గొన్నారు.

జేసీబీ, టిప్పర్ స్వాధీనం

సైదాపురం: అటవీ ప్రాంతంలో ఖనిజ సంపద కోసం తవ్వకాలను సాగిస్తున్న జేసీబీ, టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు రేంజర్ మాల్యాద్రి కథనం మేరకు తుమ్మల తలుపూరు అటవీ సమీపంలో ఖనిజ సంపదను రాత్రుల్లో తవ్వకాలు సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న నెల్లూరు అటవీశాఖ రేంజ్ అధికారులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఖనిజ సంపద కోసం తవ్వుతున్న జేసీబీని, టిప్పర్ స్వాధీనం చేసుకోగా తవ్వకాలు చేస్తున్న వ్యక్తులు పరారైనట్లు తెలిపారు.

విద్యార్థులకు ఆర్థికసాయం



ఆన్‌లైన్ నకళ్లను చూపుతున్న ప్రతినిధులు

వాకాడు: మండలంలోని బాలిరెడ్డిపాళెం సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బుధవారం పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని 20 పేద అర్చక, పురోహితుల కుటుంబాల విద్యార్థులకు రుక్మిణమ్మ దాతృత్వంతో ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున వాకాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కె. దామోదర్ రెడ్డి, సంస్థ ప్రతినిధి అనంతాచార్యులు ఆన్‌లైన్ ద్వారా వారి ఖాతాల్లో జమ చేశారు. సంస్థ ప్రతినిధులు కె హరీష్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శివకుమార్, వంశీ, గురుప్రసాద్, రాజేష్, పవన్ పాల్గొన్నారు.

మహిళ మెడలో చైన్ చోరీ

నాయుడుపేటటౌన్: మహిళ మెడలో గుర్తుతెలియని వ్యక్తి బంగారు చైన్ చోరీ చేసి పరారయ్యాడు. ఈ ఘటన బుధవారం రాత్రి నాయుడుపేటలో చోటుచేసుకుంది. పట్టణంలోని మంగపతినాయుడునగర్‌కు చెందిన గుజ్జలపూడి లలితమ్మ ఇంటి నుంచి నడిచి వెళుతుండగా బైక్‌లో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి లలితమ్మ మెడలో ఉన్న రెండు సవర్ల చైన్ లాక్కొని పరారయ్యాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా సామగ్రి వితరణ



సామగ్రి అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పెళ్లకూరు: మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఉన్న మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు బుధవారం గ్రామానికి చెందిన కేఆర్ ట్రస్ట్ చైర్మన్ వేలూరు కల్యాణ్‌రెడ్డి విద్యా సామగ్రితో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి వివిధ వస్తువులను వితరణగా అందజేశారు. సర్పంచ్ పెంచలయ్య, సుధాకర్‌రెడ్డి, సిసింద్రి, సునీల్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



చిల్లకూరు: మద్యం సేవించేందుకు భార్య డబ్బు ఇవ్వలేదని ఓ యువకుడు ఆత్మహత్యకు పాలపడిన సంఘటన నెలబల్లిరెట్టపల్లెలో బుధవారం చోటు చేసుకుంది. నెలబల్లిరెట్టపల్లెకు చెందిన మల్లి వినోద్(26) కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు ఆటో నడుపుకుని వచ్చిన డబ్బు ఇంట్లో ఇవ్వకుండా మద్యం సేవించి వాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆటోను అతని వద్ద నుంచి తీసుకెళ్లి వేరొకరికి అద్దెకు ఇచ్చి కుటుంబ జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో అతను పూటుగా మద్యం సేవించి భార్యను డబ్బు ఇవ్వాలని అడుగగా తన వద్ద లేదని చెప్పడంతో ఆమెను బెదిరించే క్రమంలో ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు రోజుల్లో ఆరోగ్యశ్రీ కార్డు



ఈమె తల్లంపాడు ఎస్టీ కాలనీకి చెందిన నాగముత్తల రాజశ్రీ. భర్త, పిల్లలున్నారు. వీరికి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు కోసం జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో ఆరోగ్యశ్రీకార్డును అధికారులు అందజేశారు. అదే ఈకార్డు కోసం గతంలో అయితే అధికారులు, ఆఫీసులు చుట్టూ తిరిగినా ఆరోగ్యశ్రీ కార్డు అందలేదు. ఇప్పుడు జగనన్న సురక్ష ద్వారా ఆరోగ్యశ్రీ కార్డు అందుకుంది.

జగనన్న సురక్షతో రేషన్ కార్డు



అక్కరపాక గ్రామానికి చెందిన పసుపులేటి తులసమ్మ. భర్త, పిల్లలు ఉన్నారు. గత ప్రభుత్వంలో పలుమార్లు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదు. జగనన్న సురక్షలో భాగంగా వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకుంది. సంబంధిత రెవెన్యూ అధికారులు విచారణ జరిపి రేషన్ కార్డు అందేలా చర్యలు చేపట్టారు. జగనన్న సురక్ష సదుస్సులో ఆమెకు రేషన్ కార్డు అధికారులు అందజేశారు.

ప్రజలకు రక్ష.. జగనన్న సురక్ష

- జగనన్న సురక్షతో ప్రజల ముంగిటకే అందిన ప్రభుత్వ సేవలు
- ఖర్చులేకుండా సర్టిఫికెట్లు



ఏకొల్లులో జగనన్న సురక్షలో రైతుకు ఆర్ఓఆర్ 1బీను అందిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి (ఫైల్)

దొరవారిసత్రం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చిన తరువాత అధికారులు అందించే ప్రతి సేవ నుంచి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది అనే విషయంలో సందేహంలేదు. ప్రభుత్వం అందించే ప్రతి సేవ కూడా ప్రజల ముంగిటకే అందించాలనే తలంపుతో వినూత్నంగా ఇటీవల విజయవంతంగా నిర్వహించిన జగనన్న సురక్ష ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేకున్న ప్రతి ఒక్కరికి ఖర్చులేకుండా ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరిగే పనిలేకుండా దరఖాస్తుదారుల ఇంటి వద్దకే ప్రతి సర్టిఫికెట్ అందించిన ఘనత జగనన్నకే దక్కింది.

డీవీ సత్రంలో వేల సర్టిఫికెట్లు పంపిణీ...

దొరవారిసత్రం మండలంలో వివిధ రకాల సర్టిఫికెట్లు కోసం 8,651 మంది దరఖాస్తు చేసుకోగా అందరికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సచివాలయం ద్వారా 11 సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోగా మరి కొన్ని సేవలు కూడా రెవెన్యూ శాఖ ద్వారా అందాయి. దీంతో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు సైతం జగనన్న సురక్ష ద్వారా శాశ్వత పరిష్కారం ఏర్పడడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

సామాన్యుల నుంచి రైతుల వరకు....

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మండల పరిధిలోని 11 గ్రామ సచివాలయాల ద్వారా కులం సర్టిఫికెట్లు 3,916, ఆదాయం సర్టిఫికెట్లు 3,949, కొత్త రేషన్ కార్డులు 7, రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్పులు 52, రేషన్‌కార్డుల విభజన 7, కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు 6, ఆర్ఓఆర్ కింద 1బీలు 158, అడంగళ్ 225, ఫ్యామిలీ సర్టిఫికెట్లు 6, ఆధార్‌కు ఫోన్ నంబర్ అనుసంధానం 270, మ్యూటేషన్ 3, డెత్ అండ్ బర్త్ సర్టిఫికెట్లు 9 ఆయా శాఖల ద్వారా దరఖాస్తుల దారులకు సర్టిఫికెట్లు జారీ చేశారు.

తిరిగే పనిలేకుండాపోయింది



ఏ సర్టిఫికెట్ కావాలన్నా ఆఫీసులు చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు జగనన్న అధికారంలో వచ్చిన తరువాత ఏ సర్టిఫికెట్ అయినా తిరిగే పనిలేకుండా పోయింది. వలంటీర్‌కు చెప్పితే చాలు ఏ సర్టిఫికెట్ అయినా ఇంటి వద్దకే తీసుకొచ్చి ఇస్తున్నారు. నా భర్త డెత్ సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకున్న ఒక్క రోజులో సచివాలయం సిబ్బంది అందజేశారు.

–సంచి లక్ష్మి, కల్లూరు

ఖర్చులేకుండా సర్టిఫికెట్ ఇచ్చారు



రూపాయి ఖర్చులేకుండా జగనన్న సురక్ష ద్వారా అందరికి అన్ని సర్టిఫికెట్లు అందాయి. గతంలో అయితే విద్యార్థుల సర్టిఫికెట్ల సైతం అధికారులు, ఆఫీసులు చుట్టూ తిరగాల్సివచ్చేంది. జగనన్న ప్రభుత్వంలో అవసరమైన సర్టిఫికెట్లు అన్నీ ఇంటి వద్దకే అందుతున్నాయి. జగనన్న పాలన మరువలేనిది.

–పాలవల్లి హైమ, పోలిరెడ్డిపాళెం

అందరూ వినియోగించుకున్నారు..



జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి సేవను వేల మంది ప్రజలు వినియోగించుకుని వారికి అవసరమైన సర్టిఫికెట్లు పొందారు. కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, వలంటీర్లు క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లారు. ప్రతి సచివాలయం పరిధిలో మంచి స్పందన వచ్చింది. –బి. సింగయ్య, ఎంపీడీఓ, డీవీ సత్రం

జగనన్న సురక్ష గొప్ప కార్యక్రమం.



తమ శాఖ పరంగా పలు సర్టిఫికెట్లు విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు అందజేయడంతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు సైతం కొన్నింటిని సులువుగా తీర్చి దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. జగనన్న సురక్ష ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు వివిధ రకాల సేవలందించాం.

–పి.గోపినాథ్‌రెడ్డి, తహసీల్దార్, డీవీ సత్రం

బ్రహ్మోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

- పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు(చిట్టమూరు): స్వయంభుగా వెలసిన మల్లాంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 26 నుంచి అక్టోబర్ 6 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు సూచించారు. మల్లాంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆయన కమిటీ సభ్యులతో కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలి వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించాలన్నారు. పుష్కరిణి పనులు వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సాయికుమార్‌రెడ్డి, సర్పంచ్ మణి, నేతలు దువ్వూరు శేషురెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు మధుసూదన్‌యాదవ్, చెంచయ్య, శ్రీహరిరెడ్డి, సుబ్బయ్య, రమణయ్య, ఈఓ శశాంక్ పాల్గొన్నారు.

ఓటర్లకు నోటీసులు

చిల్లకూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తొలగించిన ఓటర్లు ఆయా ప్రాంతాలలో నివాసం ఉన్నారా అని మరోసారి గుర్తించే క్రమంలో ఓటర్లకు పోస్టుకార్డుల ద్వారా నోటీసులు పంపుతున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన బీఎల్ఓలు ఎన్నికల పనులలో భాగంగా ఓటర్లకు పంపుతున్న పోస్టుకార్డులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్ఐ రమ్యస్వాతి, వీఆర్ఓ రమణయ్య, బీఎల్ఓలు పాల్గొన్నారు.

కేంద్రానికి నివేదించండి

నాయుడుపేటటౌన్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టభద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రాన్ని కోరే విధంగా అభ్యర్థించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని మన రాష్ట్రం తరఫున సీఎం కోరే విధంగా చూడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎంఎస్పీ ఇన్‌చార్జ్ పెంచలయ్య, నేతలు రవి, వాసు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా మహాకుంభాభిషేక మహోత్సవం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

గూడూరురూరల్: పట్టణంలోని రాజావీధిలోని గంగమ్మ పరమేశ్వరిదేవి అమ్మవారి వార్షికోత్సవ మహాకుంభాభిషేక మహోత్సవాలు బుధవారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆలయంలో హోమం నిర్వహించారు. మూడురోజుల పాటు హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ఊటుకూరులో ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు.



దేవల వడ్డిపల్లిలో గ్రామోత్సవం



రాపూరు: విశేషాలంకరణలో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడు

సైదాపురం: మండలంలోని తురిమెర్ల, చాగణంరాజుపాళెం,సైదాపురం, ఊటుకూరు గ్రామాల్లో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఊటుకూరులోని శ్రీకృష్ణ మందిరంలో, సైదాపురంలోని రామమందిరంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల శ్రీకృష్ణుడి వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఓజిలి: మండలలోని ఇనుగుంట గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణుడిని కొలువుదీర్చి శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఓజిలిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

వెంకటగిరిలో ..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని శ్రీకృష్ణదేవాలయం బంగారుపేట వేణుగోపాల దేవస్థానంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణలు అలరించాయి.

రాపూరులో..

రాపూరు: స్థానిక శ్రీమహావిష్ణువు, అయ్యప్పస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహావిష్ణువు, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలకు శ్రీకృష్ణుడు, రుక్మిణీదేవి, సత్యభామలుగా వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

దక్కిలిలో....

మండలంలోని దేవర వడ్డిపల్లిలో త్రైత సిద్ధాత ప్రభోధ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు.

పథకాలతో జగన్ చరిత్ర సృష్టించారు



లబ్ధిదారులకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని 23వ వార్డులో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపలో నేదురుమల్లికి అపూర్వ స్వాగతం లభించింది. ఇంటింటికి వెళ్లి ఆయన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే సంక్షేమ పథకాలు, నగదు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు సృష్టించి సుపరిపాలనకు శ్రీకారం చుట్టారని చెప్పారు. మళ్లీ సంక్షేమ పథకాలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, కౌన్సిలర్ ఆటంబాకం శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్లు శంకరయ్య, సుబ్బారావు, కల్యాణి, వహిద, నేతలు చిన్నా, మురళి, కామాక్షి పాల్గొన్నారు.



లబ్ధిదారులతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

జన సంక్షేమమే లక్ష్యం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): జన సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యంగా సంక్షేమపాలన అందిస్తున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాలాయపల్లి మండలంలోని ఊట్లపల్లి పంచాయతీలో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వడ్డిపల్లి, ఊట్లపల్లి, ఎస్సీ, ఎస్టీకాలనీ, పాపిరెడ్డిపల్లి కాలనీలో నేదురుమల్లి గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎంపీపీ జి.భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎస్.భాస్కర్‌రావు, వి.కార్తీక్‌రెడ్డి, సర్పంచ్ సుధాకర్‌బాబు, మండల కన్వీనర్ వెంకట సుబ్బయ్య, ఉప సర్పంచ్ నారయ్య, కో–ఆప్షన్ సభ్యుడు హాఫీజ్, నాయకులు సురేష్, చెంచు రామయ్య, సూరుల్లా, గౌస్‌బాషా, హరికృష్ణారెడ్డి, గోపికృష్ణారెడ్డి పాల్గొన్నారు

నేడు పేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- ఎమ్మెల్యే కిలివేటికి ఆహ్వానం



ఎమ్మెల్యే కిలివేటికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న సంఘ నేతలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని రాజగోపాలపురం రామాంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం స్థానిక యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం నాయుడుపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను స్థానిక యాదవ సంక్షేమ సంఘ నాయకులు కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానపత్రికను అందించారు. ముందుగా ఆ సంఘ అధ్యక్షుడు సాయిరామ్ కిషోర్ యాదవ్, బట్టా సుబ్రహ్మణ్యంయాదవ్ ఎమ్మెల్యేను సత్కరించారు. కిషోర్‌యాదవ్‌ను ఎమ్మెల్యే కిలివేటి సన్మానించారు.

అరబిందో హెల్త్‌కేర్ యూనిట్–4కు భూమిపూజ



భూమిపూజలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి

నాయుడుపేట: మండలంలోని మేనకూరు సెజ్‌లోని అరబిందో ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఎం మదన్‌మోహన్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఏపీఎల్ హెల్త్‌కేర్ యూనిట్–4 లిక్విడ్ బ్లాక్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. పరిశ్రమతో పాటు అదనంగా ఎక్స్‌టెన్షన్ లిక్విడ్ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తే మరింత మందికి అరబిందో పరిశ్రమలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ మేనకూరులో అరబిందో ఫార్మా పరిశ్రమను విస్తరించి స్థానికులకు ప్రత్యక్షగాను, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వివిధ పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. అనంతరం ఫార్మా పరిశ్రమను డైరెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కిలివేటి సందర్శించారు.

పుష్కరిణిని తీర్చిదిద్దడం అభినందనీయం

–డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు రూరల్: భక్తులకు ఉపయోగపడేలా పుష్కరిణిని తీర్చిదిద్దడం అభినందనీయమని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి కొనియాడారు. పట్టణంలోని కోనేటిమిట్టలో కొలువై ఉన్న కోదండ రామాజంనేయస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న పుష్కరిణిని మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో తీర్చిదిద్దారు. దాతలు గోపాలకృష్ణ, త్రివిక్రమ్‌రావు, శివకుమార్, భాస్కర్‌రావు, మాల్యాద్రి, ఇంద్రవర్ధన్, నాగమునెయ్యల దాతృత్వంతో ఏర్పాటు చేసిన బోరును బుధవారం డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి పుష్కరిణిలోకి నీటిని వదిలారు. ఆలయ చైర్మన్ తాళ్లూరు శ్రీనివాసులు, సంస్థ అధ్యక్షుడు కలికి జనార్ధన్‌రెడ్డి, కోఆర్డినేటర్ కిరణ్ చక్రవర్తి, దశరథరామిరెడ్డి, శ్రీకంటి రామ్మోహన్‌రావు, శ్రీనివాసయాదవ్, మహబూబ్‌బాషా, మండి శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మల్లికార్జున్

వెంకటగిరిరూరల్: గిరిజనుల అభ్యున్నతి దిశగా నిర్వహించనున్న యానాదుల రాజకీయభేరి సభను విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల మల్లికార్జున్ తెలిపారు. మండలంలోని చింతగుంట పంచాయతీలోని గుండ్లసముద్రం గిరిజన కాలనీలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు.

కల్యాణ వేంకటేశ్వరునికి పూజలు



విగ్రహం వద్ద పూజలను నిర్వహిస్తున్న భక్తులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని వళ్లి దేవసేన సమేత షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద నూతనంగా దాతల చొరవతో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆలయంలో ప్రతిష్టించే కల్యాణ వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఆలయ వ్యవస్థాపకులు చదలవాడ మోహన్‌కృష్ణ శర్మ బుధవారం సాయంత్రం ఆలయం వద్దకు తీసుకొచ్చారు. దీంతో దాతలు, భక్తులు పూజలు చేశారు.